యొక్క ఊయలలో, అతీంద్రియ సుఖం యొక్క ఊయలలో ఊగేవారు. వినాశిధనవంతులకు బదులు అవినాశి ధనవంతులుగా ఉన్నారు. రత్నజడిత కిరీటం లేదు కానీ పరమాత్మ బాబా యొక్క శిరోకిరీటాలు. రత్నజడిత శృంగారం లేదు కానీ జ్ఞానరత్నాలతో, గుణాలరూపీ రత్నాలతో శృంగారంతో సదా శృంగారించబడి ఉన్నారు. ఎంత వినాశి సర్వశ్రేష్ఠ వజ్రాలైనా, ఎంత విలువైనవి అయినా కానీ ఒక్కొక్క జ్ఞానరత్నం, గుణరత్నం ముందు వాటి విలువ ఏముంటుంది? ఈ రత్నాల ముందు అవి రాడుతో సమానం. ఎందుకంటే వినాశి. మీరు స్వయం బాబా యొక్క కంఠహారంగా అయ్యారు. ప్రభు కంఠహారం ముందు 9 లక్షల మాల అనండి లేదా 9 కోట్ల మాల అనండి దాని ముందు ఎంత విలువైన మాల అయినా కానీ ఏమీ కాదు. 36 రకాల భోజనం కూడా బ్రహ్మాభోజనం ముందు తక్కువే. ఎందుకంటే స్వయంగా బాప్‌దాదాకి నైవేద్యం పెట్టి ఈ భోజనాన్ని పరమాత్మ ప్రసాదంగా తయారుచేసుకుంటున్నారు. ప్రసాదానికి ఈ అంతిమజన్మలో కూడా భక్తాత్మలు ఎంత విలువ ఇస్తారు? మీరు సాధారణ భోజనం తినటంలేదు, ప్రభు ప్రసాదాన్ని తింటున్నారు. ఒక్కొక్క గింజ కోటానుకోట్ల కంటే శ్రేష్టమైనది. ఇటువంటి సర్వశ్రేష్ఠాత్మలు. ఈవిధమైన ఆత్మిక శ్రేష్ఠనషా ఉంటుందా? నడుస్తూ,నడుస్తూ మీ శ్రేష్ఠతను మర్చిపోవటం లేదు కదా? స్వయాన్ని సాధారణంగా భావించటంలేదు కదా? కేవలం వినేవారు లేదా వినిపించేవారిగా అయితే లేరు కదా! స్వమానం కలిగిన వారిగా అయ్యారా? వినేవారు, వినిపించేవారైతే చాలా మంది ఉన్నారు. స్వమానంలో ఉండేవారు కోట్లలో కొద్దిమందే ఉన్నారు. మీరెవరు? అనేకమందిలో ఉన్నారా లేదా కోట్లలో కొద్దిమంది వారిలో ఉన్నారా! ప్రాప్తి సమయంలో సోమరిగా అయ్యేవారిని బాప్‌దాదా ఏ తెలివి గల పిల్లలు అని అంటారు? పొందిన భాగ్యాన్ని, లభించిన భాగ్యాన్ని అనుభవం చేసుకోలేదు అంటే ఇప్పుడు మహాన్ భాగ్యవంతులుగా కాకపోతే ఇంకెప్పుడు అవుతారు? ఈ శ్రేష్ఠప్రాప్తి యొక్క సంగమయుగంలో ప్రతి అడుగులో ఇదే సూక్తి సదా స్మృతి ఉంచుకోండి - ఇప్పుడు లేకున్నా మరెప్పుడు లేదు. అర్థమైందా! మంచిది.

తమ యొక్క శ్రేష్ఠ స్వమానంలో స్థితులై ఉండేవారికి, సర్వప్రాప్తుల యొక్క బండారా, సదా సంగమయుగీ శ్రేష్ఠ స్వరాజ్యం మరియు మహాన్ భాగ్యం యొక్క అధికారి ఆత్మలకు, సదా ఆత్మికనషా మరియు సంతోష స్వరూపంగా ఉండే ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఆత్మికవిచిత్ర మేళాలో సర్వఖజానాల యొక్క ప్రాప్తి.....26-4-84

సదా శ్రేష్ఠమతదాత శివబాబా తన యొక్క సుపుత్రులు, ఆజ్ఞాకారి పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా పిల్లల కలయిక యొక్క సంలగ్నతను చూస్తున్నారు. అందరు దూదూరాల నుండి ఎందువలన వచ్చారు? కలయిక జరుపుకునేటందుకు అంటే మేళాలోకి వచ్చారు. ఈ ఆత్మికమేళా విచిత్రమేళా. ఈ మేళా యొక్క కలయిక కూడా విచిత్రమైనది మరియు విచిత్ర ఆత్మలుత విచిత్ర తండ్రిని కలుసుకుంటున్నారు. ఇది సాగరుడు మరియు నదులు యొక్క మేళా.


Created by Universal Document Converter

ఈ మేళా ఒకసారి చేసుకోవటం ద్వారా అనేక సార్లు సర్వప్రాప్తులు పొందే మేళా. ఈ మేళాలో తెరిచిఉన్న బండారా, తెరిచి ఉన్న ఖజానాలు ఉంటాయి.ఎవరికి ఏ ఖజానా కావాలో, ఎంత కావాలో అంత ఖర్చు లేకుండా, అధికారంతో తీసుకోవచ్చు.ఈ మేళాలో భాగ్యవిధాత ద్వారా భాగ్యాన్ని పొందే లక్కీ లాటరీ కూడా ఉంది. ఎంతగా భాగ్యం యొక్క శ్రేష్టలాటరీ తీసుకోవాలంటే అంతగా తీసుకోవచ్చు. ఇప్పుడు లాటరీ తీసుకుంటే చివరి వస్తుంది అనేది లేదు.ఇప్పుడు ఏది కావాలంటే, ఎంతగా భాగ్యరేఖను ధృఢసంకల్పం ద్వారా గీసుకోవాలంటే అంతగా గీసుకోవచ్చు.సెకనులో లాటరీ తీసుకోవచ్చు.ఈ మేళాలో జన్మజన్మలకు రాజ్యపదవి యొక్క అధికారాన్ని తీసుకుంటారు అంటే ఈ మేళాలో రాజయోగి నుండి జన్మజన్మలకు విశ్వరాజుగా అవుతున్నారు.ఎంత ఉన్నతమైన ప్రాప్తి యొక్క సీట్ కావాటంలే అంత ఉన్నతమైన సీట్‌ని బుక్ చేసుకోగలరు. ఈ మేళాలో అందరికీ ఒక స్వర్ణిమ అవకాశం కూడా లభిస్తుంది. ఆ స్వర్ణిమ అవకాశం ఏమిటంటే - మనస్సుతో నాబాబా అనండి మరియు బాబా యొక్క హృదయ సింహాసనాధికారి అవ్వండి. ఈ మేళాలో ఒక విశేషమైన బహుమతి కూడా లభిస్తుంది, ఆ బహుమతి ఏమిటంటే, సుఖీ మరియు సంపన్నమైన చిన్న ప్రపంచం. ఆ చిన్న ప్రపంచం బాబాలోనే ఉంది. ఈ ప్రపంచంలో ఉండేవారు సదా ప్రాప్తుల యొక్క, సంతోషాల యొక్క అలౌకిక ఊయలలో ఊగుతూ ఉంటారు.ఈ ప్రపంచంలో ఉండేవారు సదా ఈ దేహం యొక్క మట్టి యొక్క మురికి నుండి అతీతంగా ఫరిస్తా అయ్యి ఎగిరేకళలో ఎగురుతూ ఉంటారు.సదా రత్నాలతో ఆడుకుంటూ రాతిబుద్ధికి మరియు రాడులకు అతీతంగా ఉంటారు.సదా పరమాత్మ యొక్క తోడుని అనుభవం చేసుకుంటారు.నీతోనే తింటాను, నీతోనే వింటాను, నీతోనే మాట్లాడతాను, నీతోనే సర్వసంబంధాల ప్రీతి యొక్క రీతిని నిలుపుకుంటాను, నీ శ్రీమతంపైనే, ఆజ్ఞపైనే ప్రతి అడుగు వేస్తాను. ఇవే ఉత్సాహ, ఉల్లాసాల యొక్క, సంతోషం యొక్క పాట పాడుతూ ఉంటారు. ఈవిధమైన ప్రపంచం ఈ కలయిక మేళాలో లభిస్తుంది. బాబా లభించారు, ప్రపంచం లభించింది. ఇది ఆవిధమైన శ్రేష్టమేళా. ఆవిధమైన మేళాలోకి వచ్చారు కదా! మేళాను చూస్తూ ఒకే ప్రాప్తిలో లీనమైపోయి ఇతర ప్రాప్తులను మర్చిపోయే విధంగా ఉండకూడదు.ఈ ఆత్మికమేళాలో సర్వప్రాప్తులను పొంది వెళ్ళాలి. చాలా లభించింది, అని దీనిలోనే సంతోషపడి వెళ్ళిపోకండి. పూర్తిగా పొంది వెళ్ళాలి. ఇప్పుడు కూడా పరిశీలన చేసుకోండి - మేళా యొక్క సర్వప్రాప్తులను పొందానా? అని. తెరిచి ఉన్న ఖజానా కనుక సంపన్నంగా అయ్యే వెళ్ళాలి. మరలా అక్కడికి వెళ్ళి ఇది కూడా చేయాలి అని అనకూడదు.ఎంత చేయాలో అంత చేయలేదు అనయితే అనరు కదా? ఈ మేళా యొక్క గొప్పతనం అర్థమైందా! మేళా జరుపుకోవటం అంటే మహాన్‌గా అవ్వటం. కేవలం రావటం మరియు వెళ్ళటం కాదు. కానీ సంపన్న ప్రాప్తిస్వరూపంగా అవ్వాలి.ఇలా మేళా జరుపుకున్నారా? నిమిత్త సేవాధారులు ఏమనుకుంటున్నారు? వృద్ధి విధిని కూడా మారుస్తుంది. వృద్ధి అవ్వటమనేది కూడా తప్పనిసరి మరియు ప్రతి విధిలో సంపన్నంగా మరియు సంతుష్టంగా ఉండటం కూడా తప్పనిసరి. ఇప్పుడైతే ఇంకా తండ్రి మరియు పిల్లల సంబంధంతో కలుసుకుంటున్నారు. సమీపంగా వస్తున్నారు తర్వాత కేవలం దర్శనమాత్రంగా ఉండిపోతారు. మంచిది. ఆత్మికమేళా జరుపుకునేవారికి, సర్వప్రాప్తుల యొక్క సంపూర్ణ అధికారాన్ని పొందేవారికి, సదా సుఖమయ, సంపన్న ప్రపంచాన్ని తమదిగా చేసుకునేవారికి, సదా ప్రాప్తుల యొక్క, సంతోషాల యొక్క పాట పాడేవారికి, ఇలా సదా శ్రేష్టమతంపై నడిచేవారికి, ఆజ్ఞాకారి,సుపుత్రులైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter